క్లుప్తంగా

సైబర్ నేరాలపై అప్రమత్తం

సరుబుజ్జిలి: బ్యాంకుల్లో జరుగుతున్న సైబర్ నేరాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఎఫ్ఎల్ మోటివేటర్ సీహెచ్ వెంకటేష్ అన్నారు. మండలంలోని సుభద్రాపురంలో యూనియన్ బ్యాంక్ సారథ్యంలో ఎస్ఎస్టీ వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. బ్యాంకుల్లో లావాదేలు చేసే సమయంలో గుర్తుతెలియని వ్యక్తులకు ఆధార్, ఖాతా, బ్యాంకు పిన్ నెంబర్లు ఇవ్వొద్దన్నారు. డకరవలస సర్పంచ్ సురవరపు తిరుపతిరావు, గ్రామ వలంటీర్ పావని, సిబ్బంది రామారావు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు పరిష్కారం



బోరును ప్రారంభిస్తున్న సర్పంచ్ వందాన కృష్ణ

సరుబుజ్జిలి: రావివలస గ్రామంలో నిర్మించిన బోరును సర్పంచ్ వందాన కృష్ణ గురువారం ప్రారంభించారు. గ్రామంలో తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. మౌలిక సదుపాయాల ఏర్పాటుకు అన్ని విధాలా కృషిచేస్తున్నట్లు వెల్లడించారు.

వాలీబాల్ పోటీలు ప్రారంభం రేపు

ఆమదాలవలస రూరల్: మండలంలోని గరిమెళ్లకొత్తవలస (జీకేవలస) గ్రామంలో సంక్రాంతి సందర్భంగా జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను శనివారం ప్రారంభిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ నాయకుడు, పోటీల నిర్వాహకుడు బగ్గు కుమారస్వామి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలు ఒక్క రోజులో పగలు, రాత్రి నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రథమ బహుమతి రూ.10 వేలు, ద్వితీయ బహుమతి రూ.5 వేలు అందజేస్తామన్నారు. పోటీల్లో పాల్గొనేందుకు ఎటువంటి ఎంట్రీ ఫీజు లేదన్నారు. జట్ల వివరాలను నమోదు చేసుకోవడానికి 9398141833, 8142936945 నంబర్లను సంప్రదించాలన్నారు.

నేడు లక్ష్మీనరసింహా స్వామి ఉత్సవాలపై సమావేశం

జలుమూరు: చిన్నదూగాం పంచాయతీ పరిధి తిలారు జంక్షన్‌లో వెలిసిన లక్ష్మీనరసింహా స్వామి ఉత్సవాలు ఫిబ్రవరి ఒకటి నుంచి మూడు రోజులపాటు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో స్వామివారి ఆలయం వద్ద శుక్రవారం సమావేశం నిర్వహించనున్నామని ఈఓ వీవీఎస్ నారాయణ గురువారం తెలిపారు.

కబడ్డీ విజేత సింగుపురం



సింగుపురం జట్టుకు కప్‌ను అందజేస్తున్న నిర్వాహకులు

పొందూరు: మండలంలోని రాపాక గ్రామంలో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో సింగుపురం జట్టు విన్నర్‌గా, కొర్లకోట జట్టు రన్నర్‌గా, రాపాక జట్టు తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. జిల్లాలోని 45 గ్రామాల నుంచి కబడ్డీ జట్లు పోటీలో తలపడ్డాయి. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ.9 వేలు, రూ.7వేలు, రూ.5వేల నగదుతోపాటు షీల్డ్‌లను అందించారు. నిర్వాహకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో మేలు



జీవామృతం తయారీపై అవగాహన కల్పిస్తున్న ఏఓ రాజేశ్వరరావు

బూర్జ: బూర్జ గ్రామంలో రైతు సాధికార సంస్థ, వ్యవసాయ శాఖ సిబ్బంది సౌజన్యంతో సూమారు 3 వేల కేజీల ఘన జీవామృతం తయారు చేయడం జరుగుతుందని ఏఓ వి.రాజేశ్వరరావు అన్నారు. ఈ ఘన జీవామృతం ఎకరాకు 4 వందల కేజీలు చొప్పున వినియోగించుకోవాలన్నారు. మండలంలోని పాలవలస, లక్కుపురం, రామన్నపేట, బూర్జ, పి.ఎల్.దేవిపేట, ఏపీ పేట, అల్లెన గ్రామాల్లో గురువారం వినియోగంపై అవగాహన కలిస్తూ జీవామృతం పంపిణీ చేశారు. వీఏఏలు, ఐసీఆర్పీలు పాల్గొన్నారు.

కష్టపడితే గుర్తింపు: ధర్మాన



సీతారాంను అభినందిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

జలుమూరు: కష్టపడిన వారికి వైఎస్సార్‌సీపీలో సముచిత స్థానం ఉంటుందని, పదవులు చేపట్టిన వారితోపాటు నాయకులు, కార్యకర్తలు పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. పార్టీ మండల కమిటీ అధ్యక్షుడిగా కనును సీతారాంను గురువారం నియమించి సత్కరించారు.



పొందూరు: అక్కమాంబ గుడి ఆవరణలో బహుమతులను అందజేస్తున్న యంగ్‌స్టార్ యూత్‌క్లబ్ సభ్యులు



ఆమదాలవలస రూరల్: ఎంపీడీఓ కార్యాలయంలో వివేకానందుడి చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఎంపీడీఓ రేణుక



ఆమదాలవలస: ధర్మారావు క్వార్టర్స్‌లో గల చర్చి వద్ద పేద పిల్లలకు దుస్తులను అందజేస్తున్న జి.కె.వెంకుబాబు, తదితరులు



కొత్తూరు: ప్రభుత్వ జూనియర్ కాలేజీలో వివేకానంద విగ్రహానికి పూలమాల వేస్తున్న ప్రిన్సిపాల్ బండారి రవికుమార్, ఎద్దు గోపాలదాసు నాయుడు

వివేకానందుడు ఆదర్శప్రాయుడు

- ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి
- ఘనంగా యువజనోత్సవాలు

యువత సన్మార్గంలో నడవాలని, స్వామి వివేకానంద సూక్తులు ఆచరించాలని, అప్పుడే దేశ ప్రగతి ఇనుమడిస్తుందని నరసన్నపేట, పాతపట్నం ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి, పలువురు వక్తలు అన్నారు. ఆమదాలవలస, నరసన్నపేట, పాతపట్నం నియోజకవర్గాల్లోని అన్ని గ్రామాల్లో వివేకానందుడి జయంతిని గురువారం నిర్వహించారు. యువజనోత్సవాల సందర్భంగా గ్రామాల్లో పలు క్రీడా, టాలెంట్, వ్యాసరచన తదితర పోటీలు నిర్వహించి విజేతలకు నిర్వాహకులు బహుమతులు పంపిణీ చేశారు. – సాక్షి నెట్‌వర్క్



పాతపట్నం: కొరసవాడలో వివేకానందుడి విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



నరసన్నపేట: ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలోని వివేకానందుడి విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, తదితరులు



ఆమదాలవలస: కొత్తకోటవారి వీధి జంక్షన్ వద్ద ఉన్న వివేకానందుడి విగ్రహానికి పూలమాల వేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు ఎండా విశ్వనాథం, తదితరులు



సరుబుజ్జిలి: రొట్టవలస జెడ్పీ ఉన్నత పాఠశాలలో వివేకానందునికి విగ్రహానికి నివాళులర్పిస్తున్న యువత



మెళియాపుట్టి: గోకర్ణపురంలో క్విజ్ విజేతలకు బహుమతులు అందజేస్తున్న తహసీల్దార్ సరోజిని



సారవకోట: అలుదులో బహుమతులు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, బాల బ్రహ్మానంద సరస్వతి

ప్రజా సంక్షేమమే సీఎం జగన్ లక్ష్యం



జలుమూరు: సంక్షేమ పథకాల బుక్‌లెట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



పాతపట్నం: మహిళకు ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

- ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన

జలుమూరు: అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగుతోందని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. గురువారం చల్లవానిపేటలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం 100వ రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. నవరత్నాలను సీఎం జగన్ అమలు చేసి పేదలందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నారన్నారు. వలంటీర్, సచివాలయ వ్యవస్థలు దేశానికే ఆదర్శమన్నారు. ఈ ప్రభుత్వం పేద ప్రజలకు, రైతులకు, విద్యార్థులకు, మహిళలకు అన్ని వర్గాలవారికి మేలు చేస్తుందన్నారు. కరోనా సమయంలో బాధితులకు కార్పొరేట్ వైద్యం అందించి ఆదుకున్నామన్నారు.

అమరావతి, జన్మభూమి పేరుతో మోసం..

చంద్రబాబు అమరావతి పేరుతో కొద్ది మంది టీడీపీ నాయకులకు ప్రయోజనం కల్పించి రియల్ ఎస్టేట్ వ్యాపారం సాగించారన్నారు. జన్మభూమి కమిటీల పేరులతో టీడీపీ నాయకులు గత ప్రభుత్వంలో దోచుకున్నారన్నారు. వైఎస్సార్‌సీపీ సీఈసీ మెంబర్ ధర్మాన పద్మప్రియ, డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య, డీసీసీబీ మాజీ చైర్మన్ డోల జగన్, జలుమూరు, నరసన్నపేట ఎంపీపీలు వాన గోపి, అరంగి మురళి, వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ, అల్లాడ, చల్లవానిపేట పీఏసీఎస్ అధ్యక్షులు మునలినాయుడు, పి.రాజప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎం.శ్యామలరావు, పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు కనుసు సీతారాం, పార్టీ నాయకులు పి.విజయ్, కేసీహెచ్ గుప్తా, రాజాపు అప్పన్న, పంగ బావాజీ నాయుడు, ముద్దాడ బైరాగి నాయుడు, డోల ఉదయ్ కుమార్, బుక్కా లక్ష్మణ రావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

పాతపట్నం: ఈ మూడున్నరేళ్లలో ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాల ద్వారా చేకూర్చిన ప్రయోజనాన్ని ప్రజలకు తెలియజేస్తున్నామని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని ఆర్.ఎల్.పురం గ్రామంలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా, లేదా అని అడిగి తెలుసుకున్నారు. సీఎం జగన్ రాసిన లేఖను లబ్ధిదారులకు అందజేశారు. ఎంపీడీఓ పి.జయంత్ ప్రసాద్, పార్టీ నాయకులు గేదెల సూర్యం, రెడ్డి రాజు, రెడ్డి అపర్ణ, నారాయణరావు, ప్రవీణ్, డకర చిన్నారావు, వై.సూర్యం, సంజీవరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

భోగికి సర్వం సిద్ధం

సారవకోట: సంక్రాంతి నేపథ్యంలో భోగి పండగ నిర్వహించేందుకు గ్రామాల్లో యువత సన్నద్ధం అవుతున్నారు. ఇప్పటికే పాత వస్తువులు, కర్రలు, పెద్ద, పెద్ద దుంగలు సేకరించి ఒకచోట చేర్చారు. మండల కేంద్రంలోని బజారు జంక్షన్లో భోగి మంటను వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.



సారవకోట బజారు జంక్షన్లో వేసిన కర్రలు

మార్కెట్‌కు సంక్రాంతి కళ

నరసన్నపేట: మండల కేంద్రం నరసన్నపేట గురువారం కొనుగోలుదారులతో కిటకిట లాడింది. టౌన్‌లో సంక్రాంతి కళ కనిపించింది. వస్త్ర దుకాణాలు, కిరాణాతోపాటు పలు షాపులు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. ప్రధాన రహదారికికి అనుకొని ఉన్న రెండు వైపులా కొనుగోలుదారుల సందడి కనిపించింది. బజారులో ఉదయం నుంచి సాయంత్రం వరకు రద్దీ కొనసాగింది. బస్సులు, ఆటోల్లో కూడా కిక్కిరిసి కనిపించాయి.



కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్న కాలేజీ రోడ్డు

పల్లెగూటికి పండగొచ్చింది

ఆమదాలవలస: సంక్రాంతికి వలస కూలీలు, పలు ప్రాంతాల్లో ఉన్న ఉద్యోగులు సొంతగూటికి చేరుకున్నారు. గురువారం శ్రీకాకుళం రోడ్ (ఆమదాలవలస) రైల్వే స్టేషన్ ప్రయాణీకులతో కిటకిటలాడింది. ఆటోల్లో కిక్కిరుస్తూ ప్రయాణాలు సాగించారు.



రైలు దిగిన ప్రయాణీకులు

దుప్పట్ల పంపిణీ

మెళియాపుట్టి: ప్రతీ సంక్రాంతికి పేద ప్రజలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్నట్లు పట్టుపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ ఎన్.వెంకటరావు అన్నారు. గురువారం మండలంలోని గోపినాథపురం, దబ్బగూడ గ్రామాల్లోని వంద మందికి దుప్పట్లను పంపిణీ చేశారు. 15 ఏళ్లుగా సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పైల కూర్మారావు తదితరులు పాల్గొన్నారు.



దబ్బగూడలో దుప్పట్లు పంపిణీ చేస్తున్న వెంకటరావు

ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్‌కు సత్కారం

నరసన్నపేట: ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి సూచనల మేరకు గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం వంద రోజులు పూర్తిచేసిన ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్‌కు పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు గురువారం సత్కరించారు.

జిల్లాలో గడపగడపకు కార్యక్రమం వంద రోజులు పూర్తిచేసిన మూడో ఎమ్మెల్యేగా ధర్మాన కృష్ణదాస్ నిలిచారని శిష్టకరణ కార్పొరేషన్ డైరెక్టర్ సదాశివుని కృష్ణ అన్నారు. స్థానిక డిగ్రీ కళాశాల ఆవరణలో నిర్వహించిన ఓ కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యేను బార్ల వేణుగోపాలరావు తదితరులు సత్కరించారు. పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్‌ను సత్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు



రిమ్స్‌లో చికిత్స పొందుతున్న క్షతగాత్రుడు నందేశ్వరరావు

బూర్జ: మండలంలోని తుద్దలి గ్రామానికి చెందిన కాథ నందేశ్వరరావు(వెంకన్న) గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంతో తీవ్రంగా గాయపడ్డారు. వ్యక్తిగత పనుల నిమిత్తం శ్రీకాకుళం వెళ్లి తిరిగి గ్రామానికి వస్తుండగా పాలకొండ వైపు నుంచి వస్తున్న లారీని తప్పించబోయి లచ్చయ్యపేట, సింగన్నపాలెం గ్రామాల మధ్య ఉన్న వద్ద చర్చ దగ్గర ద్విచక్రవాహనం అదుపు తప్పింది. ఈ ఘటనలో రోడ్డుపై పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గుర్తించి క్షతగాత్రుడుని 108 సాయంతో రిమ్స్‌కు తరలించారు. మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించినట్లు గ్రామస్తులు, పోలీసులు తెలియజేశారు. తలకు బలమైన గాయాలు కావడంతో పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. పాలకొండలోని యూనియన్ బ్యాంకులో ఔట్సోర్సింగ్ ఉద్యోగం చేస్తున్నాడు. భార్య సత్యవతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు వాహనాల వేలం

కొత్తూరు: స్థానిక సెబ్ పోలీస్ స్టేషన్ పరిధిలో పలు కేసుల్లో సీజ్ చేసిన ద్విచక్ర వాహనాలను ఈ నెల 13 తేదీన సెబ్ పోలీస్ స్టేషన్ ఆవరణలో వేలం నిర్వహించనున్నారు. ఎస్ఐ డి.ప్రభాకరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న వ్యక్తులు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని తెలిపారు.

సంక్రాంతిని ఆనందంగా నిర్వహించుకోవాలి

ఆమదాలవలస రూరల్: సంక్రాంతి పండగను ప్రతి ఒక్కరూ ఆనందంగా నిర్వహించుకోవాలనే ఉద్దేశంతో ఏపీఎల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డాన్స్ ప్రోగ్రామ్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ పిలుపునిచ్చారు. పట్టణంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో తమ్మినేని ఇందుమతమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏపీఎల్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ఆఖరి దశకు చేరుకుంది. భోగి రోజు నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల పోస్టర్‌ను, వీఐపీ పాస్‌లను గురువారం విడుదల చేశారు. ఎస్ఎమ్ఎస్ యూత్ సభ్యులు బొడ్డేపల్లి రాము, ఈశ్వరరావు, సుమంత్, జీవా, చింతాడ గణేష్ తదితరుల పాల్గొన్నారు.



సాంస్కృతిక కార్యక్రమాల పాస్‌లను విడుదల చేస్తున్న చిరంజీవినాగ్

ఉత్సాహంగా క్రీడా పోటీలు

ఆమదాలవలస: రావికండిపేటలో వైఎస్సార్ సీపీ నాయకుడు చింతాడ రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జగనన్న సంక్రాంతి సంబరాల్లో భాగంగా రెండో రోజు గురువారం ఉత్తరాంధ్ర స్థాయి కబడ్డీ, జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు హోరాహోరీగా కొనసాగాయి. కబడ్డీలో 20 జట్లు పాల్గొన్నాయి. మామిడిపల్లి, కేఆర్‌స్టేడియం, సింగుపురం, మామిడిపల్లి, కోటబొమ్మాళి, జలుమూరు, కొర్లకోట, చాపురం, ఇచ్ఛాపురం, అక్కులపేట, పాలకొండ–ఎ జట్లు విజయం సాధించాయి. అలాగే జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో పాలకొండ, వీరఘట్టం, కొర్లకోట, శ్రీకాకుళం జట్లు సూపర్ లీగ్ స్థాయిలో కొనసాగుతున్నాయని నిర్వాహకులు తెలిపారు. రిఫరీలుగా వై.పోలినాయుడు, ఎం.వి.రమణ, ఎం.తిరుపతిరావు, కె.రామచంద్రుడు, ఆర్.లక్ష్మునాయుడు, ఎస్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.



హోరాహోరీగా తలపడుతున్న క్రీడాకారులు

ఆత్మీయ సమ్మేళనం



ఆమదాలవలస రూరల్: ఒకేచోట కలిసిన పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఆమదాలవలస రూరల్: మండలంలో దూసిపేట గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005–06లో చదువుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాల ఆవరణలో గురువారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. సంక్రాంతి సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన విద్యార్థులు వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారంతా పాఠశాల వద్దకు చేరుకుని ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఆ నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం చదువులు నేర్పిన గురువులకు ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. పాఠశాల ఆవరణలో సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆవిష్కరించారు. పాఠశాల అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తామన్నారు. రిటైర్డ్ హెచ్ఎం బుడుమూరు నారాయణమూర్తి, పూర్వ విద్యార్థులు కె.గిరిజాశంకర్, జి.విజయకుమార్, పి.మాధురి, కె.శిరీష, జి.నవీన్ తదితరులు పాల్గొన్నారు.

21 ఏళ్ల తరువాత..

పాతపట్నం: దువ్వారివీధిలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2000–01లో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు మండలంలోని రొంపివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆత్మీయ సమేశనాన్ని గురువారం నిర్వహించారు. విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో ఉన్న పూర్వవిద్యార్థులు 21 ఏళ్ల తరువాత ఒకేచోట కలుసుకున్నారు. అప్పటి ఉపాధ్యాయులు పి.బాలరాం నాయుడు, రెగేటి మధుసూదనరావు, బోనుల ప్రసాద్, గానుగుల మురళిని ఘనంగా సన్మానించారు.



పాతపట్నం: రొంపివలస హైస్కూల్‌లో కలుసుకున్న పూర్వ విద్యార్థులు